క్లుప్తంగా

దోమ తెరల పంపిణీ



వెంకటాపురం(ఎం): మండలంలోని నంది పాడు గొత్తికోయ కుటుంబాలకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూరెళ్ల రామాచారి దోమ తెరలు, బ్యాగులు, దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. తన తండ్రి లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా గొత్తికోయలకు చేయూత నందిస్తున్నట్లు వెల్లడించారు. అడవులను ఆధారంగా చేసుకొని కొండకోనల్లో నివసించే ఆదివాసీల జీవనం విభిన్న సంస్కృతి సంప్రదాయమన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఏటూరునాగారం: మండలంలోని సాయి బాబా ఆలయంలో ఉచిత వైద్య కంటి శిబిరాన్ని శరత్ మాక్సివిజన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. 90 మందికి పరీక్షలు నిర్వహించి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రభాకర్, అఫ్తాల్మిక్ అసిస్టెంట్లు ఆమోగ, నవీన్, అసిస్టెంట్ ఉపేందర్, రాహుల్ పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ



వాజేడు: మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామంలో శుక్రవారం దోమల నివారణ మందును వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పిచికారీ చేశారు. గ్రామస్తులు దోమ తెరలను తప్పనిసరిగా వాడాలని గ్రామస్తులకు వైద్యాధికారి రాహిల్ సూచించారు.

శంకరయ్య సేవలు మరువలేనివి



వాజేడు: కాంమ్రేడ్ కారం శంకరయ్య సేవలు మరువ లేనివి సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో శుక్రవారం కారం శంకరయ్య సంస్మరణ సభను పార్టీ మండల కార్యదర్శి రఘుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ పేదల పక్షాన నిస్వార్థంతో పని చేసిన వ్యక్తి శంకరయ్య అన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం సాగించడమే ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉన్నారు.

కూలిన ఇల్లు



కన్నాయిగూడెం: కురుస్తున్న వర్షాలకు మండలంలోని ముప్పనపల్లికి బిల్ల మల్లయ్యకు చెందిన ఇల్లు గురువారం రాత్రి కూలింది. బాధితుడు బిల్ల మల్లయ్య శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి పడుకునే సమయంలో ఒక్కసారిగా శబ్దం వస్తుండటంతో బయటికి వచ్చానని తెలిపారు. దీంతో తన అరుపులు విని చుట్టుపక్కన వాళ్లు వచ్చారని ఆ లోపే ఇల్లు కూలిందన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని తనకు నిలువ నీడ లేకపోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

గుర్తు తెలియని యాచకుడి మృతదేహం లభ్యం



మంగపేట: మండలంలోని చుంచుపల్లి సమీపంలో గుర్తుతెలియని యాచకుడి మృతదేహం శుక్రవారం లభ్యమైనట్లు ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు గ్రామస్తులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. కాగా, మృతుడి వయస్సు సుమారు 45 ఉంటుందని నీలం రంగు ప్యాంటు, క్రీం కలర్ చొక్కా ధరించి ఉన్నాడన్నారు. కొంత కాలంగా భిక్షాటన చేస్తు కనిపించినట్లు గ్రామస్తులు తెలిపారన్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు కాని బంధువులు కాని స్థానిక పోలీస్ స్టేషన్ సెల్ నంబర్ 87126 70092, 87126 70093 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఊరూరా ఆదివాసీ దినోత్సవం



ములుగు: ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు



ఎస్ఎస్ తాడ్వాయి: కొమురంభీం విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు, అధికారులు



ములుగు రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం ఆదివాసీలు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివాసీ జెండాలను ఎగురవేసి నినాదాలను చేశారు. గిరిజన సంప్రదాయ డోలీ, నృత్యాలతో, డప్పు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. కొమురం భీం విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల సంరక్షణ కోసం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం స్ఫూర్తితో ఆదివాసీలు సమరం సాగించాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం: ర్యాలీలో వస్తున్న నాయకులు, గిరిజనులు



పస్రాలో మాట్లాడుతున్న సీఐ రవీందర్



వాజేడు: జంగాలపల్లిలో..



వాజేడు: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



మంగపేటలో నినాదాలు చేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు



వెంకటాపురం(కె)లో..



లక్ష్మీపురంలో నినాదాలు చేస్తున్న నాయకులు



ఎస్ఎస్ తాడ్వాయి: ర్యాలీ చేస్తున్న ఆదివాసీ నాయకులు



కామారంలో ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో నాయకులు

ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న నాయకులు

వాజేడు: మండల కేంద్రానికి చెందిన వాసం సుస్మిత ఐఐటీ కెమికల్ ఇంజనీరింగ్‌లో సీటు సంపాదించింది. ఆమె చదువుకు రూ.లక్షల్లో ఖర్చు అవుతుండటంతో దాతల సాయం కోరింది. దీంతో ఆదివాసీ ఎడ్యుకేషన్ హెల్ప్ లైన్, మీ సేవ ఫౌండేషన్, గోండ్వానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా రూ.56,116లను దాతల నుంచి స్వీకరించారు. కాగా, శుక్రవారం విద్యార్థిని సుస్మిత తల్లిదండ్రులు వాసం శ్రీరామ్మూర్తి, సునీతలకు ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ఎడ్యుకేషన్ హెల్ప్ లైన్ అధ్యక్షుడు యాలం మనోజ్, ఉపాధ్యక్షుడు గౌరి బోయిన శ్రీకాంత్ టీమ్ సభ్యులు, ఆదివాసీ పెద్దల చేతుల మీదుగా అందజేశారు.

వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

వెంకటాపురం(ఎం): మండలంలోని పాలంపేట చౌరస్తాలో ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

చెట్లకు రేడియం స్టిక్కర్లు

గోవిందరావుపేట: మండల పరిధిలోని పస్రా–తాడ్వాయి జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా పస్రా ఎస్సై కమలాకర్ శుక్రవారం చెట్లకు రేడియం స్టిక్కర్లు అంటించారు. వాహనదారులు రాత్రి సమయంలో చెట్లకు తాకి ప్రమాదాలకు గురవుతుండటంతో సిబ్బందితో కలిసి స్టిక్కర్లు అంటించారు. వాహనాల లైట్లకు రేడియం స్టిక్కర్లు మెరుస్తూ కనిపించడంతో ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



ధర్మవరంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది



అరుణాచలపురంలో..

వాజేడు: వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యులు యోషిత, రాహిల్ అన్నారు. మండల పరిధిలోని అరుణాచలపురం గ్రామంలో యోషిత, ధర్మవరంలో రాహిల్ వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి మందులను అందజేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. వర్షాలు పడుతుండటంతో జ్వరాల తీవ్రత ఎక్కువ కాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



దాడుల్లో పాల్గొన్న అధికారులు

వెంకటాపురం(ఎం): మండలంలోని నల్లగుంట, మల్లయ్యపల్లిలోని గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు ఎస్సై జక్కుల సతీష్, ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్ పేర్కొన్నారు. ఎస్సైలు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు గ్రామాల్లో దాడులు నిర్వహించి 750 లీటర్ల బెల్లం పానకాన్ని, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గుడుంబా తయారుచేస్తున్న నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. గుడుంబా తయారు చేయడం, అమ్మడం నేరమన్నారు. గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

ములుగు రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ సెంటర్‌లో జాతీయ కమిటీ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించే విధానాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంజం కొమురయ్య, అమ్జద్‌పాషా, ముత్యాల రాజు, రవి, నాగరాజు, రాజయ్య, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిల్ట్ బకాయి వివరాలను వెల్లడించాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మంగపేట: మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీకి బిల్ట్ ఫ్యాక్టరీ యజమాన్యం చెల్లించాల్సిన పన్ను బకాయి వివరాలను వెల్లడించాలని కోరుతూ.. బీజేపీ మండల నాయకులు ఎంపీడీఓ శ్రీకాంత్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిల్ట్ యజమాన్యం గ్రామ పంచాయతీకి రూ.2 కోట్ల వరకు పన్ను బకాయి ఉందని వెంటనే బకాయి చెల్లించాలని బిల్ట్ యజమాన్యానికి నోటీసులు ఇచ్చినట్లు పంచాయతీ అధికారులు సమాచారం ఇచ్చారన్నారు. నోటీసుకు సంబంధించిన వివరాలను ఇప్పటివరకు తెలియపరచలేదని నోటీసులకు సంబంధించిన పూర్తి సమాచారం రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్నాటి సతీశ్, నాయకులు లింగంపెల్లి శ్రీనివాస్, నెడదవోలు శ్రీనివాస్, గూడా యాదగిరి, బాలగాని కొమరయ్య, షఫీ, ముత్తినేని వెంకటేశ్వర్లు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



గోవిందరావుపేట: ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు, విద్యార్థులు

మంగపేట: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ఎస్సై టీవీఆర్ సూరి అన్నారు. మండల కేంద్రంలో అటవీశాఖ రేంజ్ అధికారి షకీల్‌పాషా, డిప్యూటీ రేంజ్ అధికారి ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి వైఎస్సార్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం బీసీ హాస్టల్ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీకాంత్‌నాయుడు, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, డిప్యూటీ రేంజ్ అధికారి శోక్‌కుమార్, అరుణ, పంచాయతీ కార్యదర్శి సురేష్, బీట్ ఆఫీసర్లు ప్రశాంత్, సందీప్, శ్రీలత, పుణ్యలత, జోత్స్న, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల పరిధిలోని పస్రా గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎఫ్‌డీఓ వజ్రారెడ్డి ఆధ్వర్యంలో పస్రా సెయింట్ మేరి స్కూల్ పిల్లలతో కలిసి పస్రా అటవీశాఖ కార్యాలయం నుంచి గ్రామం చివరి వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం కొత్త నాగారం నర్సరీలో మాస్ ప్లాంటింగ్ ప్రోగ్రాంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పస్రా రేంజ్ అధికారి మాధవీ శీతల్, మేడారం రేంజ్ అధికారి ఎల్లయ్య, తాడ్వాయి, లింగాల రేంజ్ అధికారి కొటి సత్తయ్య, అటవీశాఖ సిబ్బంది, ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఏటూరునాగారం: ఇంటి పరిసరాలను, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని రాంనగర్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బండి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాంనగర్ పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. మంచర్ల వీరభద్రం, రాంబాబు, ప్రశాంత్, సూరిబాబు, బాలకృష్ణ, బుచ్చిబాబు, గంగరాజు, గాంధీ, అల్లిరాజు, మహేష్, రాజేష్, లచ్చిబాబు పాల్గొన్నారు.



మంగపేట: మొక్క నాటుతున్న అధికారులు

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పోలీసులు

వాజేడు: మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని చండ్రుపట్ల గ్రామంలో శుక్రవారం యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల గురించి తెలిస్తే 8712 670120 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం చంద్రుపట్ల, టేకులగూడెం గ్రామాల్లో డ్రగ్స్ సమాచారం మాకు-నగదు బహుమతి మీకు పోస్టర్లను ఆవిష్కరించారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



ములుగు: వేడుకల్లో పాల్గొన్న నాయకులు



వెంకటాపురం(కె)లో..

ములుగు: జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ జెండాను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవి చందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశ్విన్ రాథోడ్, ఇస్సార్ ఖాన్, మారం సుమన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్‌యాదవ్, అధికార ప్రతినిధి వంశీ, నేపాల్ రావు తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సైయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టెం సాయికృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు, బాలసాని వేణు, శ్రీరాముల రమేశ్, మల్లికార్జునరావు, బొగ్గుల కృష్ణార్జునరావు, మనోహర్, మహేష్, రాజేష్, ముఖేష్, వెంకటసాయి, వంశీ తదితరులు ఉన్నారు.

కానిస్టేబుల్‌కు గాయాలు



ములుగు: జిల్లా కేంద్రంలోని 163వ జాతీయ రహదారిపై తిరుమల థియేటర్ ఎదుట శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఆర్‌కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డికి గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమల థియేటర్ వద్ద ఓ వ్యక్తి డివైడర్‌ను దాటుతున్నాడు. కాగా, శ్రీకాంత్ రెడ్డి ద్విచక్రవాహనంపై వస్తు వ్యక్తిని తప్పించబోయి అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో శ్రీకాంత్ రెడ్డికి తలకు చేతులకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.